
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :102 పేజీలు 8 వెల : 5 గురువారం 08 జనవరి 2026



సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



అధికారులతో కలిసి పనులు పరిశీలన

మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

# పోలవరం 87శాతం పనులు పూర్తి

అమరావతి:పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ఏరియల్ సర్వే చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు



ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో చంద్రబాబు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశిరచుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు.. విజయవాడకు బయలుదేరనున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ

# దుష్ప్రచారం

- ప్లాంట్ భూములు ఎవ్వరికీ కేటయించేది లేదు
- భోగాపురం క్రెడిట్ కావాలంటే వైకాపా తీసుకోవచ్చు
- అన్ని వైఫల్యాల క్రెడిట్ కూడా తీసుకుంటే మంచిది
- మీడియితో లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు

పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు లోకేశ్

అనంతరం పార్టీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ



2లో..

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి



ఢిల్లీ: ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టంలో చేర్చాలని సీఎం చంద్రబాబు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను కోరారు. అమరావతికి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించడం వల్ల రాష్ట్రంలో మరింత వేగంగా అభివృద్ధి జరగడంతోపాటు రాష్ట్ర ప్రజల ఆశ నెరవేర్చినట్లవుతుందని విజ్ఞప్తి చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించాలని అడిగారు. బుధవారం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు రాత్రి ఇక్కడి కృష్ణమేనన్ మార్గ్‌లోని హెూం మంత్రి నివాసంలో అమిత్‌షాతో భేటీ అయ్యారు. 'కొత్తగా తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద చేపట్టే పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో వాటా సమకూర్చాల్సి ఉంది. దీనిలో ఏపీకి ప్రత్యామ్నాయ వెసులుబాట్లు కల్పించాలి' అని కోరారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సభ్యుడిగా ఉన్న అమిత్‌షాకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వివరించి, తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# హామీల అమలులో.. సీఎం విఫలం

- అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్‌పై దుష్ప్రచారం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- కెసిఆర్ అప్పులు చేసింది నిజమే
- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సిఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త పల్లవి అందుకున్న బిఆర్ఎస్ నేత కెటిఆర్



2లో..

ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు.

# ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు




2లో..

- ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?
- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం

# నియంత్రణలోకి వస్తున్న బ్లోఅవుట్

4 రోజుల్లో పూర్తిగా అదుపులోకి

కోనసీమ జిల్లా కలెక్టర్ వెల్లడి

మంటల అదుపునకు కొనసాగుతున్న 'నీటి గొడుగు' ఆపరేషన్

అమలాపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంభవించిన బ్లోఅవుట్ నియంత్రణలోకి వస్తోందని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఓఎన్జీసీ అధికారులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 5న బ్లోఅవుట్ జరిగినప్పుడు భారీ మంటలు రాగా.. ప్రస్తుతం ఉద్ధృతి తగ్గడంతో ప్రమాద స్థలానికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లి సిబ్బంది నియంత్రణ చర్యలు చేపడుతున్నారన్నారు. మరో నాలుగు రోజుల్లో పూర్తిగా మంటలను అదుపు చేసి క్యాపింగ్ వేస్తారని తెలిపారు. బ్లోఅవుట్ చుట్టు పక్కల గ్రామాల ప్రజల సాధారణ జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. మంటల వల్ల నష్టపోయినవారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



'బ్లోఅవుట్ సంభవించినప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. ఇరుసుమండ, గుబ్బలవారిపాలెం, లక్కవరం, చింతలపల్లి గ్రామాల ప్రజలు బతుకు జీవుడా అంటూ పరుగులు పెట్టారు. మంటలు నియంత్రించేందుకు అక్కడ కనీసం నీటి వనరులు కూడా లేవు' అని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆరోపించారు. 'ఓఎన్జీసీ సంస్థ ఇంకా ఎన్ని బావులను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందో ముందుగా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి. లేకుంటే అక్కడి కార్యకలాపాలను అడ్డుకుంటాం. బాధిత గ్రామాల ప్రజలకు ఓఎన్జీసీ సంస్థ పరిహారం అందించి మౌలిక వసతులు కల్పించాలి. లక్కవరంలో రూ.25 కోట్ల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సదుపాయం కల్పించాలి' అని డిమాండ్ చేశారు.

రక్షణ బాధ్యత ఓఎన్జీసీ సంస్థదే

భూఉపరితలం, సముద్ర జలాల్లోని తమ చమురు బావుల్లో ఏ సంస్థ కార్యకలాపాలు నిర్వహించినా అక్కడ రక్షణ చర్యల బాధ్యత తమదేనని ఓఎన్జీసీ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా తెలిపారు. 'ప్రస్తుతం మంటల తీవ్రత చాలావరకు తగ్గింది. మరికొన్ని రోజుల్లో పూర్తిగా అదుపు చేసి క్యాపింగ్ చేస్తాం. బ్లోఅవుట్ జరిగిన బావి చుట్టూ శకలాల తొలగింపు జరుగుతోంది' అని ఆయన వివరించారు.

ఉదయం

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం



విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా 'స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప, మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టడం, పీపీఏలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికి తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ది పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

## పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు లోకేశ్

**అనంతరం పార్టీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ**

విశాఖపట్నం: సాక్షి దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు..

## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



హైదరాబాద్: ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లేయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'– అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు.

రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు.

తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ–కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ – సోమశిల – శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# హామీల అమలులో.. సీఎం విఫలం



ఖమ్మం: తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో

# ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు



హైదరాబాద్: తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ÷ాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్స్ను నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

వాషఙంగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

మెదక్:ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ÷ాఎ÷ు కాస్తా అఎ÷ు(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకివచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమీలేదని కుండబద్ధలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

న్యూఢిల్లీ:త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారంనాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు–పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్టాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# పశుసంవర్ధక శాఖ ద్వారా 150 ముస్తాబు కిట్ల పంపిణీ

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

**నంద్యాల, జనవరి 07 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



సంక్షమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 ముస్తాబు కిట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు అందజేయాల్సిన ముస్తాబు కిట్లను సంబంధిత అధికారులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, సాంఘిక సంక్షమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి హాస్టల్, తరగతి గదిలో "ముస్తాబు కార్నరు ఏర్పాటు చేసి అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని సంక్షమ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షంచే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రత పాటించే విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఎమ్మెల్యే చదలవాడకు చిరు సత్కారం



**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 07 :**

జనవరి 4 వ తేదీన విజయవాడలో విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోగ్రామ్ సందర్భంగా నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవిందబాబు కి బుధవారం చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల మురళీ, బొగ్గారపు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరూ ప్రభుత్వ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 07 :**



నరసరావుపేటఉపాలపాడు రహదారి పనుల్లో కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట నుండి పాలపాడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పనుల్లో నిమగ్నమైన కార్మికులతో ఎమ్మెల్యే స్నేహపూర్వకంగా మాట్లాడి వారి జీవన పరిస్థితులు, సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కార్మికుల రోజువారీ కూలి వేతనం సమయానికి అందుతోందా?, పని సమయంలో భద్రతా చర్యలు అమలవుతున్నాయా?, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉన్నాయా? వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశ్నించారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని సదుపాయాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే ఇంటి స్థలం లేకపోయిన వారు, స్వంత ఇల్లు లేని నిరుపేదలు, ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్ అర్హత ఉండి ఇప్పటివరకు పొందని వారు సంబంధిత శాఖల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు పేదల సంక్షమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ముఖ్యంగా కార్మికులు, కూలీలు, నిరుపేద వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే తన బాధ్యతగా భావిస్తున్నానని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

# మా భూమి లోకి రానికుండా అడ్డుకుంటున్నారు...

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా.**



రేణిగుంట మండలం కుర్ర కాలువ గ్రామంలోని సర్వేనెంబర్ 29/3 లో గల ఒక ఎకరా 12 సెంట్లు భూమి వెంకట కృష్ణయ్య పేరు మీద ఉండడం వారి కుమార్తె వద్ద నేను కొనుగోలు చేసుకున్నాన్ని కానీ ప్రస్తుతం ఆ స్థలంలోకి రానీయకుండా స్థానిక దళిత వర్గానికి చెందిన వ్యక్తి దౌర్జన్యం చేస్తున్నాడని బాధితుడు కిషోర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.

రేణిగుంట మండలం జి పాల్యం పంచాయతీలో రెవెన్యూ అధికారులు సమగ్ర భూ రీ సర్వే ను గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. బుధవారం కుర్ర కాలువ సర్వేనెంబర్ 29/3 లో రీ సర్వే జరపడానికి రెవెన్యూ అధికారులు చేరుకున్నారు. కానీ కుర్ర కాలువ హరిజనవాడకు చెందిన నాగరాజు కుటుంబ సభ్యులు ఈ భూమి పై కోర్టులో కేసు ఉందని సర్వే చేయడానికి వీల్లేదని అడ్డుకున్నారు. అదే సమయంలో భూమి మా పేరుతో ఉంది అంటూ వెంకట కృష్ణయ్య కుమార్తె వారి సంబంధికులు అక్కడికి చేరుకున్నారు. సర్వే చేసుకునేందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదని వెంకట కృష్ణయ్య కుటుంబీకులు తెలిపారు. కానీ దళిత వర్గానికి చెందిన వారు అడ్డు చెప్పడంతో విషయాన్ని వీఆర్వో తాసిల్దార్ దృష్టికి తీసుకొని వెళ్ళింది. ఇరు వర్గాలను తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ మీ సమస్యను వివరించండి అని తెలిపి సర్వేను కొనసాగించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ మేము అగ్రిమెంట్ చేసుకున్న భూమి మీ వద్దకు మమ్మల్ని రానీకుండా మాపై ఎస్సీ ఎస్టీ కేసు పెడతామంటూ భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. అధికారులు మాపై దయవుంచి సర్వే చేసి మా భూమిని మాకు అప్పగించాలని కోరారు.

# చివరి ఆయికట్టు వరకు సాగునీటిని అందిస్తున్నాం

**వైకాపా నేతలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షరాలు గౌరు చరిత రెడ్డి ఫైర్**

**నంద్యాల జనవరి 7:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల... రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన వారికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షరాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో శ్రీశైలం, నందికొట్కూరు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి, గీతా జయసూర్యలతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక, మట్టి, మద్యం మాఫియాలపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదని వారు మండిపడ్డారు. వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ప్రతి అడుగును తడిపి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలగనూరు కరకట్ట మట్టిని సైతం వైకాపా హయాంలో అమ్ముకున్నారని ఆరోపించారు. కరకట్ట ప్రమాదంలో ఉన్నా పట్టించుకోకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తక్షణ మరమ్మతులకు కోటి రూపాయలు, శాశ్వత పనుల కోసం ఇటీవల మరో రూ. 58 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే ప్రాజెక్టుల కోసం రూ. 6600 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ప్రాజెక్టులపై అవగాహన లేని వైకాపా నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రాజెక్టుల అభివృద్ధిపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని బుడ్డా రాజశేఖర రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుప్పం వరకు సాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటి సంఘాల చైర్మన్ రామలింగారెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ పాల్గొన్నారు.

# సమాజంలో స్త్రీ,పురుషులు అందరూ సమానమే



**లింగ సమానత్వమం ను పెంపొందించుకోవాలి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ప్రస్తుత సమాజంలో స్త్రీ,పురుషులు అందరూ సమానమే అని, ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా జీవించాలని ఏపిఎం రాధాకృష్ణ,సీసీలు తెలియజేశారు. బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు వెలుగు కార్యాలయం నందు మండల సమైక్య లీడర్లు చంద్రమ్మ,సుజాతమ్మ మరియు సభ్యుల ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్,మానవాభివృద్ధి విభాగ కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ స్త్రీ పురుష భేదాభిప్రాయాలు లేకుండా జీవించాలని, అందరూ సమానమే అని తెలియజేశారు. బాలవివాహాలను ఎట్టి పరిస్థితులలో చేయకూడదని, బాల్యవివాహాల ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వారు తెలియజేశారు. లింగసమానత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా వెనుకబడి ఉందని,ప్రజలందరూ లింగ వివక్షతను వీడనాడి బాధ్యతాయుతంగా మెలగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు బి. ఆంజనేయుల్సు,. ఆంజనేయులు, ఓబులేసు,కరీం భాష,రామకృష్ణ, అకౌంటెంట్ త్రివేణి,సమైక్య మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**నంద్యాల జనవరి.7:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ గార్ల జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యకురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షరాలు కటికే భాను ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం నందు గల మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షరాలు పట్నం రాజేశ్వరి, బిసి సంక్షమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పులే ల విగ్రహా దాత నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షరాలు నంది విజయలక్ష్మ,ఎం.ఈ.వో లు సోమశేఖర్, అబ్రహం, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియదాసు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సురేంద్ర , మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే ల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3 వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం ఆనందంగా వుందనివారు అన్నారు. విద్యార్థులు పూలే అంబేద్కర్ ల ఆలోచనా విధానంతో మహనీయుల అడుగు జాడల్లో నడిచి వారి భవిష్యత్తుని ఉన్నతంగా మార్చుకోవాలని తెలిపారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డ మరియు విద్యార్థులు ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షరాలు ఆకుతోట పద్మావతి ,బేతంచర్ల మండల అధ్యక్షరాలు కొమ్ము పెద్దక్క, వెంకటలక్ష్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ బహిరంగ వేలం వాయిదా.

**తిరుపతి-ఉదయం న్యూస్:**



నగర పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టు బహిరంగ వేలం ఈ నెల 9 న తేది సిల్డ్ టెండర్, బహిరంగ వేలము వాయిదా వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ఃస్టేః ఆర్డర్ కారణముగా ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టునకు జరుగవలసిన షీల్డ్ టెండర్, బహిరంగ వేలము ను వాయిదా వేశామని తెలిపారు. రేపు అనగా తేది. 08-01-2026 న జరగవలసిన సిల్డ్/ బహిరంగ వేలము నందు తిరుమల బై పాసు రోడ్డులోని శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ నందు గల అన్ని పాపు రూములకు, అదేవిధంగా పాత అలిపిరి రోడ్డు(రాం×మీా ఎదురుగా) గల షాపింగ్ కాంప్లెక్స్ లోని పాపు రూము నెం 1 మరియు 2 లకు తప్ప మిగిలిన అన్ని షాపు రూములకు, వినాయక సాగర్ నందు గల స్విమ్మింగ్ పూల్ నకు, గేమ్ జోన్ నకు మరియు మిగిలిన షాపు రూములకు యధావిధిగా టెండర్లు నిర్వహిస్తామని తెలిపారు.

# గండికోట ఉత్సవాలను విజయవంతం గా నిర్వహిద్దాం

**కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జనవరి 11, 12, 13 తేదీల్లో వైభవంగా గండికోట ఉత్సవాల నిర్వహణ.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గండికోట ‹గండికోట ఉత్సవాల› ను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక కార్య చరణ ప్రణాళికలు రూపొందించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా అధికారులతో, ఈవెంట్ నిర్వహక ప్రతినిధులు, జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించగా.. జిల్లా కలెక్టర్ వాటిపై పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని రకాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

# చిన్నజీయర్ స్వామి సహకారంతో వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి

**(అరకులోయ ఉదయం న్యూస్)**



అరకులోయ పివిటిజి (ఏ.పి ఆర్ పివిటీజీ స్కూల్.) ఏపి ఆర్ బాయ్స్ కాలేజ్ లో వికాస తరంగిణి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వర్మ , గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లోసురేంద్ర చేతుల మీదుగా 800 మంది గిరిజన విద్యార్థులకు ఉచిత చలి దుప్పట్లు పంపిణీ చెయ్యడం జరిగిందిఅనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూలిపాడేరు ఏజెన్సీలో వికాస్ తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో 5 వేల చలి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారుసంస్థ అధ్యర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామనిప్రకృతి వైపరీత్యాలు ఎక్కడ సంబవించిన అక్కడ ఈ సంస్థ పనిచేస్తుంది పాడేరు ఏజెన్సీలో ఈ చలికాలంలో ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి మేరకు సుమారు 3 వేలకు పైగా చలి దుప్పట్లు ఆదివాసి ప్రాంతాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు అల్లూరి సీతారామరాజు జిల్లా,మన్యం పార్వతీపురం,అనకాపల్లి జిల్లాలో చినజీయర్ స్వామి సహాయ సహకారంతో 10.వేల దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూవిస్తృతమైన చలి గాలులు వీస్తున్న పరిస్థితులో గిరిజన సంఘం వినతి మన్నించి చలి దుప్పట్లు ఉచితంగా లిఅందించిన వికాసతరంగిణి సంస్తవారికి ధన్య వాదములు తెలిపారు భవిష్యత్ లో ఏజెన్సీలో ఆదివాసులకు మరింత సేవలులిఅందించాడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారుఏపీ ఆర్ పివిటీజీ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ చి. హెచ్ రమణ

కళాశాల ప్రిన్సిపాల్ జి. రామకృష్ణ గిరిజన సంఘం నాయకుల్లు_.రామారావు

బి.దశరథ్.ఎస్.ఫ్ ఐ మండలకార్యదర్శి ఎస్,ఐసు బాబు సిఐటియు మండల కార్యదర్శి జి.భగత్ రామ్కళాశాల లెక్చరర్ చంద్రు పాడల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 07 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 35 (28 చెక్కులు 7 ఞాజ లను) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ.34,11,275/- (ముప్పై నాలుగు లక్షల పదకొండు వేల రెండు వందల డెబ్బై ఐదు) రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 545 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 5,32,25,261/- (ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై ఒక్క) రూపాయలను చెక్కుల రూపంలో యరపతినేని అందజేశారు.

# పీపీపీ విధానాలతో ప్రజా వైద్యాన్ని నాశనం చేస్తున్నారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

**గుంటూరు, ఉదయం న్యూస్, జనవరి 07 :**




రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజల సమస్యలను విస్మరించి నేల విడిచి సాము చేస్తున్నట్టు వ్యవహరిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల అవసరాలు, ఇబ్బందులపై కనీసం మాట్లాడే స్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం బాధాకరమన్నారు.

ఎన్నికల ముందు పేదవారికి, అన్ని వర్గాల ప్రజలకు విద్య, వైద్యం అందిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముగిసిన వెంటనే "ఏరు దాటిన తర్వాత తెప్ప తెగిలేసినట్టు" ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా వైద్య రంగంలో పీపీపీ విధానాల పేరుతో ప్రజలకు దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానమని, పీపీపీ నుంచి చంద్రబాబు ప్రభుత్వం వెంటనే వెనక్కు తగ్గాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలే ఈ ప్రభుత్వాన్ని వెనక్కు పంపిస్తారని హెచ్చరించారు.

సంక్రాంతి తర్వాత సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, పీపీపీని రద్దు చేస్తారా లేక ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తారా అన్నది తేల్చుకోవాల్సిందేనని అన్నారు. ఇప్పటికే అనేక రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. భోగి పండుగ రోజు గ్రామాలు, పట్టణాల్లో భోగి మంటల్లో పీపీపీ జీఓ కాపీలను దగ్ధం చేస్తామని ప్రకటించారు. ప్రజానీకం అంతా స్పందించి ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

అలాగే నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోందని విమర్శించారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో వాయిద్యం వాయించినట్టు" చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏం కొనాలన్నా, ఏం తినాలన్నా అందుబాటులో లేని పరిస్థితి నెలకొందన్నారు. ధరల పెరుగుదలకు నిరసనగా ప్రజలను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

ఇంటి స్థలాల పంపిణీ అంశంలో కూడా ప్రజలను వరుసగా మోసం చేస్తున్నారని జంగాల అజయ్ కుమార్ మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అర్హులైన వారికి గ్రామాల్లో ఒక సెంటు, పట్టణాల్లో ఒక సెంటు ఇస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తానని చంద్రబాబు నాయుడు చెప్పి ప్రజలను మాయమాటలతో ముంచేశారని విమర్శించారు.

ఇప్పటికే సిపిఐ ఆధ్వర్యంలో అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు పెట్టించామని గుర్తు చేశారు. ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న పాలకులు చివరకు ప్రజల శాపానికి గురవుతారని చంద్రబాబు నాయుడికి జంగాల అజయ్ కుమార్ హెచ్చరించారు.


# పల్నాడును రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పిలుపు




**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 07 :**

పల్నాడు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు పిలుపు నిచ్చారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేకకార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించే గోడ పత్రికలు, కరపత్రాలు కలెక్టర్ ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అధిక వేగం, హెల్మెట్‌లు, సీట్‌బెల్టులు వాడకపోవడం వంటివి కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచడం చాలా అవసరమని, దీనికోసం ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, చిన్నపిల్లలకు రెండు చక్రాల వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకి సూచించారు. విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ అధికారి, మోటార్ వాహన శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్‌టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# దాబాలు, రెస్టారెంట్లలో మద్యం నిషేధ ఆజ్ఞలు




**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 07:**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండల పరిధిలోని హైవే లలో వున్న అన్ని ధాభాలు మరియు రెస్టారెంట్ లలో మద్యం సేవించడం మరియు అమ్మడం నిషేధిస్తూ వారికి ఆదేశాలు జారిచేయడమైనది అని పిడుగురాళ్ల పోలీసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు వారి సూచన మేరకు ప్రతి డాబా, రెస్టారెంట్ లలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడమైనది. పోలీసు సూచనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన తీసుకోవడం జరుగుతుందని పిడుగురాళ్ల పోలీసులు హెచ్చరించారు.

# జాతీయ స్థాయిలో ఆర్చరీ పోటీలకు అర్హత సాధించిన స్వాభి జై ప్రసాద్

**(అరకులోయ ఉదయం న్యూస్)**



మణిపూర్ రాష్ట్రంలోనీ ఇంపాల్ లో ఈ నెల 14 నుండి 19 వరకు జరిగే ఆర్చరీ గేమ్స్ లో పాల్గొనేందుకుదాతలు సహాయ సహకారం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర విజ్ఞప్తి చేశారుప్రభుత్వం తక్షణమే అన్ని ఖర్సులు భరించి పోటీలకు పంపే ఏర్పాటు చెయ్యాలనీ కోరారు అరకులోయ మండలం బాస్కి పంచాయతీ బౌన్సు గుడ గ్రామానికి చెందిన స్వాభి జైప్రసాద్ మన్యం జిల్ల పార్వతీపురం జోగింపేట సివోఇ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువు తున్నారునవంబర్ 7,8,9 తేదీన పాడేరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 విలు విద్యాపోటీలో ఇండియన్ రౌండ్లో మూదటి స్థానం సాధించారుజనవరి 14 నుండి 19.తుదివరకు జాతీయ స్థాయి విలువిద్య పోటీలు మణిపూర్ రాజధాని ఇంపాల్ లో జరిగే పోటీలో పాల్గొంటున్నారు నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన స్వాభి జైప్రసాద్ ఆర్థిక ఇబ్బందులు వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేసారుఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుల్లు_. రామారావు,బి దశరథ్ స్వాభి అప్పల స్వామి పాల్గొన్నారుస్వాభి జైప్రసాద్ విలువిద్య క్రీడాకారుడు 82472413667416494625

# ఉదయం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లోని తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ బుధవారం రోజున ఉదయం జాతీయ దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పాత్రికేయులు విధులను నిర్వహిస్తూ సమాచారాన్ని ప్రజలకు అందజేయాలని ఆయన తెలియజేశారు.ప్రస్తుత సమాజంలో పత్రికలు,న్యూస్ ఛానల్ కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలియజేశారు.పత్రికలు మరియు న్యూస్ ఛానల్ ల ద్వారా ఏ విషయమైనా క్షణాలలో ప్రజలకు చేరుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సైపుద్దీన్, మోహన్,తుగ్గలి పాత్రికేయులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కర్నూలు ఉదయం న్యూస్:**







నగరంలో రెబెల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సబ్ సినిమా విడుదల సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మన వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజా సబ్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావాలని,ప్రభాస్ పుట్టిన రోజు,ఆయన సినిమా విడుదల సందర్భంగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్,వెంకటేష్, మధు,ప్రసాద్,కృష్ణ, వీరేశ్, మల్లి, జగదీష్, శివ, శ్రవణ్ కుమార్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజలందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు తెలియజేశారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు స్పెషల్ శానిటేషన్ పనులలో భాగంగా సుంకులమ్మ గుడి వద్ద కాలువలో పేరుకుపోయిన చెత్తను,చెత్త దిబ్బలను జెసిబి,ట్రాక్టర్ సహాయంతో పంచాయితీ కార్మికుల ద్వారా పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తొలగించారు.అనంతరం కాలువల నందు ఎటువంటి దోమలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ గ్రామంలో పర్యటించి ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ప్రజలందరూ గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ ను,చెత్త తోపుడు బండిలలో మాత్రమే చెత్త వెయ్యాలని ప్రజలకు తెలియజేశారు.ప్రభుత్వం ఉచితంగా అందజేసిన తడి చెత్త,పొడి చెత్త డబ్బాలను వినియోగించి చెత్త సేకరణ వాహనాల వద్దకు తీసుకుని వచ్చి వేయాలని ఆయన తెలియజేశారు. సుంకులమ్మ గుడి వద్ద ఎటువంటి చెత్తను ప్రజలు వేయకూడదని ఆయన తెలియజేశారు.గుడి వద్ద చెత్త వేయడం వలన అంటు వ్యాధులు ప్రబలి గ్రామంలో అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని ఆయన తెలియజేశారు. ప్రజలందరూ అధికారులకు సహకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ప్రజాప్రతినిధులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సుంకులమ్మ దేవాలయం వద్ద చెత్త తొలగింపు.**
**పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం.**
**గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించిన పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ,ప్రజా ప్రతినిధులు.**

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి

**బద్వేలు ఉదయం, ప్రతినిధి**

రైతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తోందని బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి తెలిపారు. కలసపాడు మండలం పెండ్లిమర్రి పంచాయతీలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా కలసపాడు మండలంలో సుమారు 4000 పాసుపుస్తకాలు వచ్చాయని తెలిపారు. కొన్ని చోట్ల ఆధార్ తప్పిదాల వల్ల కొన్ని నిలిచిపోయాయని, ప్రతి రైతుకు పాసుపుస్తకం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలోని 25 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ జరుగుతుండగా, ఇప్పటికే 15 గ్రామాల్లో పూర్తయిందని, మిగిలిన 9 గ్రామాల్లో కూడా త్వరలోనే పూర్తి చేసి




పట్టాలు అందజేస్తామన్నారు. ప్రతినెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన ఈ కొత్త పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే సవరించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అనంతరం రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురవాణి గారు, ఏపీ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధనకోట రంతు గారు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోసన్న గారు, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ నాగేంద్ర గారు, సీతా వెంకటసుబ్బయ్య గారు, కలసపాడు టిడిపి ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి గారు, ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు

కొత్తపల్లి చిన్న రంగారెడ్డి గారు, రాచెరువు నీటి సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు, మామిళ్ళపల్లె మన్యం మల్లికార్జున రెడ్డి గారు, పెండ్లిమర్రి టిడిపి నాయకులు లక్ష్మరెడ్డి గారు, వెంకట్రామిరెడ్డి గారు, చంద్రశేఖర్ రెడ్డి గారు, యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి గారు, తెల్లపాడు రోసి రెడ్డి గారు, తంబళ్లపల్లె ఉమామహేశ్వర్ గారు, డీలర్ దాదా గారు, పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి గారు, డిప్యూటీ తహసీల్దార్ మోహనరాజు గారు, ఆర్ఐ సింధుజ గారు, వీఆర్వో వేణు గారు తదితరులు పాల్గొన్నారు.

# గురు స్వామి రాగిమాను ప్రతాప్ కుమార్ ఆశీర్వాదం తీసుకున్న సీనియర్ జర్నలిస్టు భూమిరెడ్డి వెంకటేష్ తో పాటు పలువురు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



36 సంవత్సరములుగా ఏకధాటిగా అయ్యప్ప స్వామి మాల వేస్తూ ఆ అయ్యప్ప స్వామి పట్ల ఎంత భక్తిశ్రద్ధలు నియమనిష్టలు ఉన్నాయో అంతే నియమనిష్టలతో 36 సంవత్సరములుగా మన బద్వేల్ పట్టణంలో ఏసియన్ సంస్థల చైర్మన్ ప్రముఖ కాంట్రాక్టర్ రాగిమాను ప్రతాప్ కుమార్ గారు ఇవాల్టి రోజున హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పాదయాత్రగా బయలుదేరి వారు ఆ శబరి గ్రీసుడు కొలువైనటువంటి శబరిమల కొండకు ఇరుముడితో వెళుతున్నారు వారికి ఆ అయ్యప్పస్వామి నిజస్వరూప దర్శనం కలగాలని భగవంతుని ప్రార్థించారు స్వామివారిని దర్శించుకున్న ఏపీయూజేడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్ తో పాటు పలువురు పాత్రికేయులు భక్తులు

# కాశీం స్వామి ఉరుసు సందర్భంగా రాష్ట్ర స్థాయి రాతి దూలం పోటీలు

**మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామంలో వెలసిన శ్రీ కాశీం స్వామి ఉరుసు సందర్భంగా జనవరి 25 ఆదివారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆశీస్సులతో రాష్ట్ర మరియు అంతరాష్ట్ర రాతిదూలం పోటీలను నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాతి దూలం పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి, పత్తికొండ ఎమ్మెల్యే పి.ఏ నరసింహ చౌదరిలు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. రాతిదూలం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి బర్మా వీరభద్రప్ప 50,000, రెండవ బహుమతి మేకల ఓబులప్ప 40 వేలు, మూడవ బహుమతి చిన్నగుంటి కాసింనాయుడు, లక్ష్మ



కాంత్, రాజు, ఆర్ఎంపి కాసిం నాయుడు 30 వేలు, నాలుగో బహుమతి బర్మా కౌశిక్, ఎఫ్ఏ కావిన్ 20 వేలు, ఐదవ బహుమతి చిన్న సంజప్ప, గురురంగస్వామి 10 వేలు, ఆరవ బహుమతి పెద్ద తిమ్మప్ప శ్రీనివాసులు 5 వేలు అందజేయినట్లు ఆయన తెలియజేశారు. రాతిదూలం బండను దాత చిన్న తిమ్మప్ప గారి ఓబులేసు ఏర్పాటు చేయునట్లు ఆయన తెలియజేశారు. కావున కాశీం స్వామి ఉరుసు సందర్భంగా ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ బర్మా వీరభద్రప్ప తెలియజేశారు.

# హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ భూముల స్వాధీనానికి: జిల్లా కలెక్టర్ నోటీసులు!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



50 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం. వేల కోట్ల రూపాయల విలువైన వర్శిటీ భూములను అమ్మి దోచుకోవాలనుకుంటున్నారా? కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం విద్యా సంస్థల భూములను అమ్ముకోవాలనుకుంటోందివిద్యా సంస్థల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ సర్కార్ కు అల్టిమేటం, రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ భూములున్నాయి పాతబస్తీలో సల్కం చెరువును కబ్జా చేసి విద్యా వ్యాపారం చేస్తున్న ఒవైసీపై చర్యలేవి? వాటిని స్వాధీనం చేసుకుని ప్రజోపయోగ అవసరాలకు ఎందుకు ఉపయోగించడం లేదు. విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే వర్శిటీల, విద్యా సంస్థల భూములపై కన్నేయడం సిగ్గు చేటుతక్షణమే సర్కార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమోక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని..మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు.

ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతట అదే వస్తుందని వివరించారు. తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచించారు. సినీ హీరోయిన్, డెమొక్రటిక్ సంఘ కోఫౌండర్ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత మహిళల్లో అసాధారణ శక్తి ఉంటుందని.. సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి మహిళల ఆలోచనలు విన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో 25 మంది మహిళలకు ప్రోత్సాహం అందించగా.. 18 మంది నామినేషన్ దాఖలు చేశారని.. ఇందులో 11 మంది మహిళలు వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పర్యావరణం వ్యవసాయం పై వాతావరణ మార్పుల ప్రభావం:

**జాతీయ బీసీ సంక్షమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రస్తుతం వాతావరణ మార్పు ప్రపంచాన్ని వణికిస్తున్న అంశమని అర్థమౌతూనే ఉంది. కారణం, ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే అన్ని రంగాల్లోకి అతి ముఖ్యమైంది వ్యవసాయం-ఆహారొత్పత్తి. ప్రతి చిన్న వాతావరణ ఎగుడు, దిగుడులు, పర్యావరణ పరిణామాలు, అత్యంత సున్నితమైన జీవావరణం పై పడతాయి. ఫలితంగా మన ఆహారానికి కీలకమైన పంటల సాగు, జీవాల పెంపకం, సమస్యల వలయంలోకి నెట్టబడతాయని ఇప్పటికే అనుభవాలు చెప్తున్నాయి.

ఈ వాతావరణ మార్పుకు హరిత గృహవాయువులు, మూల కారకాలని అర్థమౌతూనే ఉంది. హరితగృహ వాయువుల్లో బొగ్గుపులుసు కార్బన్ డైయాక్సైడ్, వాయువు, మిథేన్, నైట్రస్ అక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్లతో పాటు హైడ్రోఫ్లోరో కార్బన్స్, సల్ఫర్ హెగ్జాఫ్లోరైడ్, పెరోఫ్లోర్ కార్బన్ వంటి ఫ్లోరినేటెడ్ వాయువులు ముఖ్యమైనవి. వీటి సాంద్రత పెరిగిన కొలది భూమి, పర్యావరణం వేడెక్కుతుంది. అనేక వాతావరణ మార్పులు సంభవిస్తాయి.

పట్టిక: గత శతాబ్దకాలంలో పెరిగిన హరిత గృహ వాయువుల సాంద్రత

| హరిత గృహ వాయువు | పెరుగుదల: |
|---|---|
| బొగ్గుపులుసు వాయువు | 31 |
| మిథేన్ | 151 |
| ఓజోన్ | 31 |
| నైట్రస్ ఆక్సైడ్ | 31 |

ఉష్ణోగ్రత పరంగా గత దశాబ్ది కాలంలో సాధారణ స్థాయికంటే షుమారు 0.60 సెల్సియస్ పెరిగింది. యిది అత్యంత వేగంగా పెరుగుతూ, వచ్చే వందేళ్ళల్లో 3.5 -5 సెల్సియస్ పెరిగే స్థితి కనబడుతున్నది. అలానే వర్ష ఋతువుల్లో మార్పు లొచ్చాయి. గత 14-15 సంవత్సరాల్లో 11 సంవత్సరాలు వర్షపాతం అనిశ్చిత స్థితికి చేరినట్లు అర్థమౌతుంది. వర్షం పడే రోజుల సంఖ్య కూడా తగ్గటం అనుభవం లోకి వచ్చింది. సంవత్సరానికి 1.9 పిపియం స్థాయిలో బొగ్గుపులుసు వాయువు సాంద్రత పెరుగుతూ వస్తున్నది. ఫలితంగా 2050 నాటికి 550 పిపియం, 2100 నాటికి 700 పిపియం కు చేరే అవకాశం ఉంది. గత దశాబ్దకాలంలో చలిగాలులు, వర్షాభావ పరిస్థితులు, వరదలు, ఉప్పెనలు తరచుగా అనుభవంలోకి వచ్చాయి.

సముద్రమట్టం 1950 నుండి సంవత్సరానికి 5మి. మీ పెరుగుతూ వస్తున్నదని, అధ్యయనకారులు తెలియజేస్తున్నారు. అలాగే హిమాలయ పర్వత మంచు శిఖరాలు వేగంగా కరుగుతున్నాయి. వ్యవసాయంతో ముడి పడివున్న వర్షపాతం, నీటి వనర్లు ఈ మద్యకాలంలో అనేక ప్రతికూల పరిస్థితుల్ని కలిగించడం చూస్తునే ఉన్నాం. తీవ్రమౌతున్న వాతావరణ మార్పు ఈ స్థితిని ఇంకా వేగవంతం చేసి ఆహారోత్పత్తి విషయంలో మనల్ని అభద్రతకు చేర్చబోతున్నది.

గత శతాబ్ద 70వ దశకం నుండి ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావం, కరువు పరిస్థితులు తరుచుగా పునరావృతమౌతున్నాయి. ఈ కరువులకు, పెరుగుతూ పోతున్న ఉష్ణోగ్రతలకు, తగ్గుతున్న వర్షాపాతానికి, కరిగిపోతున్న మంచు పొరలకు, దిశ మరల్చబడుతున్న గాలులకు, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలకు సంబంధం ఉన్న అనే సైన్స్ చెబుతున్న సత్యం.

ఇప్పటికే నీటి ఎద్దడి, భూవనరు తరుగుదల, పతనమౌతూపోతున్న జీవవైవిధ్యతలు మన అహార ఉత్పత్తిపై ప్రభావం చూపెడుతున్నాయి.

# సురక్షతమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ై. హైమావతి అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సురక్షతమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గల హొటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహార వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షంచాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షణ్ణంగా తనిఖీ చేసి వారి మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షతమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి.అమృత శ్రీ. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ చేయట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రైతు.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రూ.2 లక్షల లోపు రుణం ఉన్నవారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో విడుదల చేసినా తనకు రుణమాఫీ కాలేదని పిటిషన్ దాఖలు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో తనకున్న వ్యవసాయ భూమిపై, అరూర్ గ్రామంలోన్ని నరా బ్యాంకులో రూ.1.50 లక్షల రుణం తీసుకున్న నరసింహారెడ్డి అనే రైతు, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో 567 విడుదల చేసిందని, కానీ తన రుణం మాఫీ కాలేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రైతు:కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరడంతో విచారణ వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.

# పేద గిరిజనులకు అండగా ఆదివాసి గిరిజన సంఘం

**ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్**

**చింతపల్లి/(అరకులోయ ఉదయం న్యూస్)**



చింతపల్లి మండలం ఆంధ్ర కాశ్మీర్ కి పేరు పొందిన తాజంగి పంచాయితీ, వంత మామిడి గ్రామంలో కృష్ణ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ డాక్టర్, కమల తేజస్వి ప్రభంజనం వారి ఆర్థిక సహకారంతో, 60 దుప్పట్లు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రముఖ సంస్థలు సేవా సంఘాలు దుప్పట్లతోపాటు మెడకల్ క్యాంపులు కూడా నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం కోరుతుందని అన్నారు, ఆదివాసి గిరిజన సంఘం పోరాటలతో పాటు మెడికల్ క్యాంపులు కూడా సామాజిక దృపదంలో అన్నారు, గిరిజన చట్టాలు హక్కులు అమలు కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, పాంగి, ధనుంజయ్ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి, సాగిన చిరంజీవి, స్థానిక గిరిజనులు బోనంగి రామన్న పడాల్, పిట్టల పోతురాజు, బోనంగి, తెల్లన పడాల్, తిమ్మడ అప్పలనాయుడు మరియు వంతమామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ డ్రై లెట్రిన్ కూల్చివేత

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు హైకోర్టు ఆదేశాల మేరకు బస్టాండ్ కు వెనుక వైపున వున్న కమ్యునిటీ డ్రై లెట్రిన్ అధికారులు కూల్చివేశారు. జొన్నగిరి గ్రామ నివాసి అయిన చెరువు రాజశేఖర్ సన్నాఫ్ రాజు అను వ్యక్తి తన ఇంటి ముందు కమ్యునిటీ డ్రై లెట్రిన్ వున్నందువలన చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, చెడు వాసన వల్ల వ్యాధులు కూడా వస్తున్నాయని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా డ్రై లెట్రిన్ ను తొలగించాలని గౌరవనీయ హైకోర్టు అమరావతి నందు డబ్ల్యూ.పి నంబర్ 32788/2023 తో కేసు దాఖలు చేశారు. అమరావతి హైకోర్టు రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సహకారంతో గ్రామ పంచాయతీ అధికారులు సదరు డ్రై లెట్రిన్ ను తొలగించాలని ఉత్తర్వులు ఇవ్వడంతో, కోర్టు ఆదేశాల మేరకు బుధవారం రోజున జొన్నగిరి గ్రామంలో రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సహకారంతో డ్రై లెట్రిన్ ను అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి యస్.ఐ మల్లికార్జున, ఆర్.ఐ వెంకట్రాముడు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణ స్వామి, వీఆర్వో కాశీ రంగస్వామి, జొన్నగిరి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠకు చిహ్నంగా మారిన కారు



దిల్లీ: వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) తన బాధ్యతల నిర్వహణలో విఫలమైందని సుప్రీంకోర్టు మంగళవారం పెదవి విరిచింది. రెండు వారాల్లో నిపుణుల సమావేశం నిర్వహించి కాలుష్య పరిస్థితి మరింతగా దిగజారిపోతుండటానికి కారణాలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీల ధర్మాసనం ఆదేశించింది. వాహన రద్దీని తగ్గించడానికి దిల్లీ సరిహద్దుల్లోని టోల్ ప్లాజాలను మూసివేయడమో, మరో ప్రాంతానికి తరలించడమో చేయాలంటూ దాఖలైన వ్యాజ్యంపై విచారణను రెండునెలలు వాయిదా వేయాల్సిందిగా సీఏక్యూఎం అభ్యర్థించడాన్ని కోర్టు తప్పు పట్టింది. ఒకటికి మించి కార్లు కలిగి ఉండే ప్రవృత్తిని నిరోధించడం ద్వారా వాయు కాలుష్యాన్ని నివారించవచ్చని న్యాయవాది రాకేశ్ ద్వివేది చేసిన సూచనపై స్పందించింది. "ప్రతిష్ఠకు చిహ్నంగా కారు మారిపోయింది. ప్రజలు తమ పొదుపు మొత్తాన్ని కారు కొనుగోలుకు వాడుతున్నారు.. సైకిళ్ల వాడకం కనుమరుగైంది" అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ధనికులు అతి ఖరీదైన కార్లకు బదులు విద్యుత్ కార్లు వినియోగించాలన్నారు. కమిషన్ ఈనెల 2న సమావేశం నిర్వహించి రెండు నెలల అనంతరం కోర్టు సమక్షానికి వస్తామని చెప్పడం సమ్మతం కాదని స్పష్టం చేశారు.

**సామాన్యులు ఎలా ప్రయాణిస్తారు?**

పంటవ్యర్థాల దహనం, బస్సులు, ట్రక్కులు తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు పేర్కొనడంపై ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలా సులభమమని, వాటిని నిలిపివేస్తే సామాన్య పౌరులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదని వ్యాఖ్యానించింది. శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని సీఏక్యూఎంను ఆదేశించింది. సంక్లిష్ట కారణమేదైనా ఉంటే దానిని గుర్తించాలని, సమర్థమైన పరిష్కారాలు అన్వేషించాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది.

## మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల సాధనకు

# ప్రణాళిక సిద్ధం



**ఒక్కో వార్డుకు ఆరుగురు ఆశావహుల ఎంపిక**
**మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల సాధనకు కాంగ్రెస్ ప్రణాళిక**
**బలమైన అభ్యర్థుల కోసం క్షేత్రస్థాయి సర్వే**
**సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ**
**కీలక అంశాలపై చర్చ**

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల అనుభవాలతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ముందుజాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల సాధనకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పార్టీ తరఫున అంతర్గతంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించనుంది. ప్రజల అభిప్రాయాలను సేకరించి... కాంగ్రెస్ తరఫున పోటీ చేసేందుకు ఒక్కో వార్డుకు ఆరుగురి చొప్పున ఆశావహుల్ని ఎంపిక చేయాలని యోచిస్తోంది. మంగళవారం శాసన సభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశమై పలు అంశాలపై గంటపాటు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధానంగా ఈ నెల 8న గాంధీభవన్‌లో జరిగే పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై నేతలు మాట్లాడుకున్నట్లు సమాచారం. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడంపై కాంగ్రెస్ తరఫున రాష్ట్రంలో చేపట్టాల్సిన ఆందోళన కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిసింది. కృష్ణా జలాలపై అసెంబ్లీలో ప్రభుత్వం ఇచ్చిన ప్రజంటేషన్‌తో ప్రజలకు మంచి సమాచారం అందిందని సీఎంతో మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నట్లు సమాచారం. అత్యంత పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటినుంచే దృష్టి సారించాలని, అన్ని స్థాయిల్లోని నేతలతో మాట్లాడాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. డివిజన్, వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు సూచించనున్నారు. ప్రచార వ్యూహాలను గురువారం జరిగే పీసీసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. పీసీసీ అనుబంధ సంస్థలన్నింటికీ అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల నియామకం, కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీని సంక్రాంతికల్లా పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా కాంగ్రెస్ కమిటీల్లో కార్యవర్గ సభ్యులను, మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కూడా త్వరగా పూర్తి చేయాలని, పార్టీ పూర్తి సన్నద్ధతతో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఇద్దరు నేతలూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగా

# కేసీఆర్ గ్రామాలను ముత్యాల్లా తీర్చిదిద్దారు



సిద్దిపేట: 'మా ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలను కేసీఆర్... ముత్యాల్లాగా తీర్చిదిద్దితే, రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం మురికికూపాలుగా మార్చేసింది' అంటూ మాజీ మంత్రి, శాసనసభలో భారాస ఉప నేత తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. తన నియోజకవర్గం పరిధిలో గెలుపొందిన భారాస సర్పంచులు, ఉపసర్పంచులకు మంగళవారం సిద్దిపేటలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... "కేసీఆర్ హయాంలో ప్రతి చిన్న గ్రామపంచాయతీకి సైతం ట్రాక్టర్, వైకుంఠధామం, డంప్‌యార్డు వసతులను సమకూర్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల తర్వాత ఎన్నికలు నిర్వహించడంతో అభివృద్ధి కుంటుపడింది. సిద్దిపేట నియోజకవర్గంలోని గ్రామాలు అత్యధిక అవార్డులు సాధించాయి. ఈ ప్రభుత్వ హయాంలో అవార్డులు రాలేదు సరికదా... అధ్వానంగా మార్చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఇప్పటివరకు సొంత డబ్బులతో పనులు చేశారు. మొన్నటివరకు ఎన్నికలు పూర్తికాక 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. ఇప్పుడు నేరుగా సర్పంచుల ఖాతాల్లో నిధులు జమ అవుతాయి. సిద్దిపేట ప్రాంతంలో ఎనిమిదేళ్ల క్రితం ఎనిమిది వేల ఎకరాల్లోనే వరి సాగయ్యేది. ఇప్పుడదే వరి 80 వేల ఎకరాల్లో పండుతోంది.

ఇదంతా కాళేశ్వరం సంబంధిత జలాశయాలతోనే సాధ్యమైంది. కాళేశ్వరం కూలిందన్న రేవంత్‌రెడ్డి.. ఇన్ని వేల ఎకరాలకు నీరెలా వచ్చిందో చెప్పాలి" అని ప్రశ్నించారు.

# హిల్ట్‌పై రాజీ ప్రసక్తే లేదు

**ప్రతిపక్షలు కోరితే విచారణకు సిద్ధం**
**2014 నుంచి హిల్ట్ పాలసీ వరకు ఏ ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయిస్తాం**
**శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
**సభ నిరవధిక వాయిదా**



**హిల్ట్ పాలసీ ప్రకటించగానే భూములు అమ్మకానికి పెట్టి రూ.5లక్షల కోట్ల కుంభకోణం చేస్తున్నారంటూ ప్రధాన ప్రతిపక్షం ఆరోపించింది. ఆరోపించిన వారు మాత్రం వాకౌట్ చేసి వెళ్లారు. సభ నుంచి పారిపోయి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.**

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలోని కాలుష్య కారక పరిశ్రమల్ని ఓఆర్ఆర్ బయటికి తరలించే విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రకటించారు. శాసనసభలో మంగళవారం తెలంగాణ రైజింగ్, హిల్ట్ పాలసీలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్ చుట్టూ 842 ఎకరాల పారిశ్రామిక భూముల్ని ఇప్పటికే సేకరించామని.. మరో 10వేల ఎకరాలకు పైగా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. హిల్ట్ పాలసీ విషయంలో ప్రతిపక్షలు ఏవైనా ప్రభుత్వానికి లేఖ రాస్తే ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు. 2014 నుంచి ఇప్పటి హిల్ట్ పాలసీ వరకు ఏ ఏజెన్సీతోనైనా విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ మనుగడకే ఈ నిర్ణయం

ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి చెందుతున్న 10 నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ప్రస్తుతం దిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ భయంకరంగా 628గా ఉంది. హైదరాబాద్‌లో 202గా ఉంది. కాలుష్య నివారణ, ఖజానాకి ఆదాయం, పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లో డీజిల్ బస్సుల్ని విడతలవారీగా బయటికి పంపాలని నిర్ణయించింది. రూ.806 కోట్ల నష్టం వాటిల్లినా హైదరాబాద్ మనుగడకే కాలుష్యరహితం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను లేకుండా చూశాం. ప్రజారవాణా కోసం భవిష్యత్తులో 2000 ఎలక్ట్రిక్ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. మరోవైపు 2036 సంవత్సరానికి అనుగుణంగా హైదరాబాద్‌లో మురుగునీటి శుద్ధికి 39 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపడుతున్నాం. భారాస విధానంతో రూ.574 కోట్లే.. హిల్ట్‌తో రూ.10,776 కోట్లు

వాస్తవానికి పరిశ్రమల తరలింపు విషయంలో భూముల బదలాయింపు ద్వారా ఎకరాకు రూ.12.1 లక్షలు కట్టాలని భారాస నిర్ణయించింది. ఆ విధానంతో ప్రభుత్వానికి రూ.574 కోట్లు మాత్రమే వచ్చేది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న హిల్ట్ పాలసీతో భారీగా ఆదాయం సమకూరబోతోంది. మొత్తంగా ఖజానాకు రూ.10,776 కోట్లు రాబోతోంది. మేం పరిపూర్ణం చేయబోతున్నాం

ఉమ్మడి రాష్ట్రం నుంచి కాలుష్యకారక పరిశ్రమలపై ఒక్కో అడుగు పడుతూ వచ్చింది. దాన్ని మేం పరిపూర్ణం చేయబోతున్నాం. బాలానగర్, జీడిమెట్ల వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో వాయుకాలుష్యం విపరీతంగా పెరగడంతో ఎన్‌జీటీ సూచనల దృష్ట్యా 2012 జులై 28న ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో జారీ అయింది. దాని ప్రకారం నగరంలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటికి తరలించాలని 2013లోనే కమిటీ నివేదిక ఇచ్చింది. పరిశ్రమల భూములు యాజమాన్యాలవే. వాటిపైన ప్రభుత్వానికి ఎలాంటి హక్కుల్లేవు. విభజన తర్వాత ఈ భూములపై భారాస ప్రభుత్వం మూడు రకాల విధానపరమైన నిర్ణయాలు తీసుకుంది. 2020లో ఓఆర్ఆర్ లోపలి పరిశ్రమల్ని బయటికి తరలించి ఆరు పారిశ్రామిక పార్కులుగా మార్చేందుకు గ్రిడ్ పాలసీని ప్రకటించింది. ఇండస్ట్రియల్ పార్కుల్లోని భూముల్లో 50శాతం ఐటీ పార్కులకు ఇచ్చి.. మిగిలిన భూముల్ని యజమాన్యాలు ఏమైనా చేసుకోవచ్చని స్పష్టం చేసింది.

# సోయా కొనుగోళ్లపై ఆందోళన

**బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్**
**స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు**
**మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్**



ఆదిలాబాద్:ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు.

జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# 13 సిక్సర్లు 12 ఫోర్లతో అమన్ రావు విశ్వరూపం

హైదరాబాద్ ఓపెనర్ అమన్ రావ్ విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్‌పై డబుల్ సెంచరీ సాధించాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి సిక్సర్ కొట్టి తన 200 పరుగులు పూర్తి చేసుకున్నాడు. అమెరికాలో జన్మించిన అమన్ ఇప్పుడు భారత దేశవాళీ క్రికెట్‌లో దుమ్ము రేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ ప్రస్తుత ఎడిషన్‌లో గ్రూప్ స్టేజ్ ఆరో రౌండ్‌లో హైదరాబాద్ బెంగాల్‌తో తలపడింది. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగాల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అమన్ రావ్, రాహుల్ సింగ్ హైదరాబాద్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ మొదటి వికెట్‌కు శతక (104) భాగస్వామ్యం నెలకొల్పారు. రాహుల్ 65 పరుగులు చేసి ఔటయ్యాడు. అమన్ కెప్టెన్ తిలక్ వర్మతో కలిసి రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 38వ ఓవర్‌లో ఒక పరుగు తీసి 108 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇది అమన్‌కు లిస్ట్ ఏ క్రికెట్‌లో మొదటి సెంచరీ. దీనిని పూర్తి చేసిన తర్వాత అతను దూకుడుగా బ్యాటింగ్ చేయడం ప్రారంభించాడు. తదుపరి 100 పరుగులు కేవలం 46 బంతుల్లోనే సాధించాడు. చివరి ఓవర్ నడుస్తున్నప్పుడు, అమన్ తన డబుల్ సెంచరీని పూర్తి చేయలేడేమో అనిపించింది. ఆకాష్‌దీప్ వేసిన చివరి ఓవర్‌లో, చివరి బంతికి ముందు అతను 194 పరుగులతో ఉన్నాడు. అప్పుడు సిక్సర్ కొట్టి తన డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అమన్ 154 బంతుల్లో 200 పరుగులు చేశాడు, ఇందులో
13 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి.
అమన్ రావ్ జూన్ 2, 2004న
మాడిసన్‌లో జన్మించాడు. మేడిసన్ అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలో ఒక నగరం. అమన్ ఇూా 2026లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో కనిపించనున్నాడు. ఫ్రాంచైజీ అతన్ని ఆక్షన్లో అతని బేస్ ప్రైస్ 30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది.అమన్ రావ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, అతను లిస్ట్ ఏలో 3 మ్యాచ్‌లలో 252 పరుగులు చేశాడు. 11 ు20 మ్యాచ్‌లలో 2 అర్ధశతకాలతో సహా 301 పరుగులు చేశాడు.




# గిల్, సూర్య, యశస్వి జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్టాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హాజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ సిరాజ్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లోనే మహమ్మద్ షమీ(3/70) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, గిల్, శ్రేయస్, జైస్వాల్.. బుధవారం బరోడాకు వెళ్లనున్నారు. న్యూజిలాండ్అబశ్రీశ్రీతో వన్డే సిరీస్ నేపథ్యంలో అక్కడ జట్టుతో చేరనున్నారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

**సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్ 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ**



యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), కెప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.. కెరీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది



భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ టీమ్?ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్ కెరీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రికెట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రికెట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడించాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్‌లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ‹విరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రికెట్ ఈ రెండు బ్యాటర్?కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రికెట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షిస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్‌గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్‌ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.౿ అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకోని టెస్టు క్రికెట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్‌లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.

# తంబీల ఆగ్రహం



టాలీవుడ్‌లో ఇప్పుడు స్టార్ హీరోయిన్ నయనతార హాట్ టాపిక్‌గా మారారు. దాదాపు దశాబ్దం పాటు ఏ సినిమా ప్రమోషన్లకూ వెళ్లకుండా, ః నో ప్రమోషన్ః పాలసీని గట్టిగా పాటిస్తూ వచ్చిన ఆమె... మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు చిత్రం కోసం మాత్రం ఆ నియమాన్ని పక్కనపెట్టారు. దర్శకుడు అనిల్ రావిపూడితో కలిసి న్యూ ఇయర్ స్పెషల్‌గా విడుదల చేసిన ప్రమోషనల్ వీడియోలో నయన్ సరదాగా కనిపించి, స్వయంగా cప్రమోషన్స్ ఏమీ లేవా?c అని అడగడం చూసి తమిళ సినీ వర్గాలు షాక్‌లో పడ్డాయి. అనిల్ రావిపూడి ఆశ్చర్యంతో నవ్వుతూ, నయన్ ప్రమోషన్లకు ఒప్పుకోవడమే పెద్ద ప్రమోషన్ అని జోక్ చేశారు. చివర్లో చిరు స్టైల్‌లో డైలాగ్ చెప్పి, సినిమా జనవరి 12న రిలీజ్ అని అనౌన్స్ చేయడం సూపర్ హిట్ అయింది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లపై నయనతార పాల్గొంటుండటం కోలీవుడ్‌లో మాత్రం పెద్ద చర్చనీయాంశం అయింది. తమిళంలో ఎంత పెద్ద హీరోలతో నటించినా, తన సొంత లేడీ ఓరియెంటెడ్ చిత్రాలకు కూడా ప్రమోషన్లకు రాని నయన్, తెలుగు సినిమా కోసం ఇలా ముందుకు రావడం తమిళ ప్రేక్షకులు, నిర్మాతలు జీర్ణించుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో cతమిళ సినిమాలు మీకు టమాటా పచ్చడి లాగా చులకనగా కనిపిస్తున్నాయా?c అంటూ ఘాటు ట్రోల్స్, విమర్శలు వెల్లువెత్తాయి. తమిళ నిర్మాతలను ఇబ్బంది పెడుతున్నారని, టాలీవుడ్ పట్ల పక్షపాతం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రిలీజ్ డేట్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'వారణాసి 'పై అంచనాలు రోజురోజుకీ ఆకాశాన్ని తాకుతున్నాయి. భారతీయ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. పూర్తిస్థాయి ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌కు సంగీతం ఎం.ఎం. కీరవాణి అందిస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ సిద్ధం చేశారు. పూర్తి స్థాయి ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల జరిగిన గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌లో విడుదలైన 'వారణాసి ప్రపంచం' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాను 2027 ఏప్రిల్‌లో విడుదల చేయాలనే టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథనాయికగా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ టాక్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, 2027 ఏప్రిల్ 9న ప్రపంచవ్యాప్తంగా 'వారణాసి'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు వినిపిస్తోంది. శ్రీరామ నవమి పర్వదినాన్ని టార్గెట్ చేస్తూ, లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని రాజమౌళి మాస్టర్ ప్లాన్ వేశారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సినిమాపై ఉన్న భారీ క్రేజ్‌కు ఈ రిలీజ్ డేట్ వార్త మరింత బలం చేకూర్చడంతో, సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ సందడి చేస్తున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో 100 కోట్ల మంది ప్రజలకు చేరువయ్యేలా రిలీజ్ చేయడం ద్వారా రూ.10వేల కోట్ల కలెక్షన్లు రాబట్టేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నట్లు టాక్.

# బాలీవుడ్ ఎంట్రీ ఫిక్స్



మలయాళ చిత్రసీమ నుంచి తనదైన నటనతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న నటి కళ్యాణి ప్రియదర్శన్ ్ రీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పటికీ 'స్టార్ కిడ్డ ట్యాగ్‌కే పరిమితం కాకుండా తన ప్రతిభతోనే అవకాశాలు దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది కళ్యాణి.

తెలుగులో అఖిల్ సరసన 'హలో' సినిమాతో పరిచయమైనప్పటికీ, అక్కడ ఆశించిన స్థాయి బ్రేక్ రాకపోవడంతో ఆమె మలయాళ సినిమాలపై ఫోకస్ పెట్టింది. అక్కడ కథబలం ఉన్న పాత్రలు ఎంచుకుంటూ క్రమంగా తన స్థానాన్ని బలపరుచుకుంది. ఆ ప్రయాణానికి అసలైన మైలురాయిగా నిలిచింది తాజాగా గతేడాది వచ్చిన 'లోక: చాప్టర్ 1 చంద్ర'. ఫీమెల్ సెంట్రిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో కళ్యాణి ఇంటెన్స్ యాక్షన్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా సుమారు రూ.300 కోట్ల వసూళ్లు సాధించి సంచలన రికార్డులు సృష్టించింది. మలయాళంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలవడంతో పాటు, కళ్యాణి ్ రీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా మారింది.

ఈ భారీ విజయం తర్వాత కళ్యాణి ప్రియదర్శన్ పేరు పాన్ ఇండియా స్థాయిలో గట్టిగా వినిపించడం మొదలైంది. అదే సమయంలో ఆమె బాలీవుడ్ ఎంట్రీపై కూడా గట్టిగా చర్చ జరుగుతోంది.

తాజా సమాచారం ప్రకారం, బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించనున్న జాంబీ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రళయ్‌'లో కళ్యాణి లీడింగ్ లేడీగా కనిపించనుందనే టాక్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 'ధురంధర్ణఅబశ్రీశ్రీతో రూ.వెయ్యి కోట్లు కొల్లగొట్టిన రణ్‌వీర్ చేస్తున్న ఈ సినిమా పోస్ట్-అపోకలిప్టిక్ జాంబీ సర్వైవల్ స్టోరీగా రూపొందనుందని సమాచారం. భారీ వీఎఫ్ఎక్స్, వరల్డ్ బిల్డింగ్, ఎమోషనల్ డెప్త్‌తో ఈ చిత్రాన్ని హాలీవుడ్ స్టైల్‌లో తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# పరోక్షంగా ఫైర్!

టాలీవుడ్‌లో మరోసారి ఓ పెద్ద వివాదం దుమారం రేపుతోంది. సీనియర్ నటుడు శివాజీ ఓ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తెలంగాణ మహిళా కమిషన్ కూడా ఆయనకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచింది. ఈ కామెంట్స్‌పై నటి అనసూయ భరద్వాజ్ తీవ్రంగా స్పందించి, మహిళలకు సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇలాంటి మాటలు సమాజంలో తప్పుడు సందేశం ఇస్తాయని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది.

చిన్మయి వంటి మరికొందరు కూడా శివాజీపై ధ్వజమెత్తారు. అయితే కొందరు శివాజీకి సపోర్ట్ చేస్తూ, ఆయన మాటల్లో తప్పేమీ లేదని, సమాజంలో డ్రెస్ సెన్స్ గురించి మాట్లాడడం సహజమని వాదిస్తున్నారు. ఈ వివాదంలోకి ఇప్పుడు సీనియర్ నటి రాశి కూడా ఎంట్రీ ఇచ్చారు. రాశి మాట్లాడుతూ, శివాజీ తనకు చాలా ఏళ్లుగా తెలుసు, ఆయన చేసిన కామెంట్స్ పూర్తిగా తప్పు కాదు కానీ కొన్ని పదాలు మాత్రం తప్పుగా వచ్చాయని, అందుకు ఆయన సారీ కూడా చెప్పారని అన్నారు. అనసూయపై కౌంటర్ ఇస్తూ, నాలుగేళ్ల క్రితం ఓ షోలో ఃరాశి ఫలాలుః అని



పలకాల్సిన చోట ఃరాశి గారి ఫలాలుః అని అనసూయ చెప్పి నవ్వుకున్నారని, అందులో తన పేరును ఫన్నీగా ఉపయోగించారని పేర్కొన్నారు. మైక్ దొరికింది కదా అని ఏమైనా మాట్లాడకూడదని పేరు చెప్పకుండా అనసూయకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# షాకింగ్ అప్‌డేట్



తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా తనకంటూ తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మెగా అభిమానులే కాకుండా, సాధారణ మూవీ లవర్స్ కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తుండటం సినిమాపై హైప్‌ను మరింత పెంచింది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 12న విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్ర ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. మెగాస్టార్ స్టైలిష్ లుక్, మాస్ డైలాగ్స్, ఎమోషనల్ టచ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కూడా మెగా ఫ్యాన్స్‌కు పండుగలా మారింది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ తదుపరి ప్రాజెక్ట్ కూడా ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'వాల్తేరు వీరయ్య'తో బ్లాక్‌బస్టర్ ఇచ్చిన దర్శకుడు బాబీ తో చిరు తన ్ రీర్‌లో 158వ సినిమాలో నటించనున్నారు. బాబీకి ప్రస్తుతం మంచి క్రేజ్ ఉంది. గత సంక్రాంతికి నందమూరి బాలకృష్ణ హీరోగా వచ్చిన 'డాకు మహారాజ్ణతో భారీ విజయాన్ని అందుకున్న బాబీ, ఇప్పుడు మరోసారి మెగాస్టార్‌తో మాసివ్ హిట్ కొట్టాలని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చిరంజీవి కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసినట్టుగా వార్తలు వచ్చినా, తాజా సమాచారం ప్రకారం కథలో కొన్ని మార్పులు చేసినట్టుగా తెలుస్తోంది.

ముందుగా అనుకున్న కథ బాగానే ఉన్నప్పటికీ, దానికి దగ్గరగా ఉండే కథతో ఇటీవలే ఓ సినిమా రావడంతో అదే తరహా కథను రిపీట్ చేయకూడదన్న ఆలోచనతో బాబీ కొత్త కథను సిద్ధం చేస్తున్నారని సమాచారం. అందుకే చిరంజీవిఉబాబీ కాంబోలో రాబోయే సినిమా పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో, మాస్‌తో పాటు ఎమోషన్ కూడా బలంగా ఉండేలా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాబీ ఈ సినిమాను మెగాస్టార్ ్ రీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా డిజైన్ చేస్తున్నాడని టాక్. ఈ ప్రాజెక్ట్‌లో చిరంజీవిని ఇప్పటివరకు చూడని కొత్త షేడ్‌లో చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం మలయాళ స్టార్ మోహన్ లాల్‌ను తీసుకునే ఆలోచనలో చిత్రబృందం ఉందన్న వార్తలు వినిపిస్తు న్నాయి. చిరంజీవి మోహన్ లాల్ కాంబినేషన్ మరోసారి తెరపై కనిపిస్తే ప్రేక్షకులకు అది ప్రత్యేక ఆకర్షణగా మారనుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల నందమూరి బాలకృష్ణఉగోపీచంద్ మలినేని కాంబోలో కూడా కథ మారిందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు చిరంజీవి సినిమా కథలోనూ మార్పులు జరగడం ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు దారి తీసింది.

# బ్యాక్ టూ బ్యాక్

నందమూరి కళ్యాణ్ రామ్ బింబిసార సినిమాతో తన ్ రీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆ తర్వాత మళ్లీ అలాంటి హిట్టు పడలేదు. గతేడాది వచ్చిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ నిరాశ పరిచింది. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని చూస్తున్నారు. కొత్త సబ్జెక్ట్స్ కోసం ట్రై చేస్తున్నారు. ఏదోకటి చేసేద్దాం అనుకోకుండా, కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఆల్రెడీ ఒక ప్రాజెక్టును అనౌన్స్ చేసిన నందమూరి హీరో.. మరో రెండు కథలకు పాజిటివ్ సిగ్నల్ ఇచ్చినట్టు టాక్ వినిపిస్తోంది.

బింబిసారకు కొనసాగింపుగా బింబిసార-2 సినిమా తెరకెక్కనున్నట్లు కళ్యాణ్ రామ్ ఇది వరకే ప్రకటించారు. ఫస్ట్ పార్ట్ తీసిన డైరెక్టర్ వశిష్ఠ ఈ స్వీల్ ను తెరక్కించడం లేదు. మరో దర్శకుడు అనిల్ పాడూరికి బింబిసార-2 బాధ్యతలు అప్పగించారు. అయితే ప్రకటన వచ్చి ఆరు నెలలు గడిచింది కానీ.. ఈ ప్రాజెక్ట్ ఎక్కడ దాకా వచ్చింది? షూటింగ్ స్టార్ట్ అయిందా లేదా? వంటి వివరాలేమీ బయటకు రాలేదు.

ఇదిలా ఉంటే రచయిత శ్రీకాంత్ విస్సాతో కళ్యాణ్ రామ్ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారనే టాక్ నడుస్తోంది. ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు కథలు, మాటలు అందించిన శ్రీకాంత్.. మెగా ఫోన్ పట్టి దర్శకత్వం చేయాలని ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కళ్యాణ్ రామ్ కి ఓ కథ నేరేట్ చేశారట. ప్రస్తుతం కథపై డిస్కషన్స్ జరుగుతున్నాయట. ఇది కాకుండా మరో కొత్త దర్శకుడు కూడా ఓ కథ చెప్పారట. దాని మీదా ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయట.

ఇలా కళ్యాణ్ రామ్ బింబిసార-2 తో పాటుగా మరో రెండు స్టోరీలను లైన్ లో పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. వీటిల్లో రెండు నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్ లో హోమ్ ప్రొడక్షన్‌లో రూపొందనున్నాయి. ఒకటి మాత్రం బయటి బ్యానర్ లో చేస్తారని అంటున్నారు. అయితే వీటిల్లో ఏది ముందుగా పట్టాలెక్కుతుందనేది చూడాలి.



# సందడే సందడి



శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ' నారీ నారీ నడుమ మురారి '. టైటిల్ కు తగ్గట్టుగానే ఇందులో శర్వా సరసన సంయుక్త మీనన్, సాక్ష వైద్య వంటి ఇద్దరు ముద్దుగుమ్మలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. విడుదల తేదీ దగ్గర పడుతున్నా ఎందుకనో చిత్ర బృందం పెద్దగా ప్రచారం చేయడం లేదని సినీ భావిస్తున్నారు. ఇలాంటి టైంలో మేకర్స్ ఓ క్రేజీ అనౌన్స్ మెంట్ అందించారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో పెర్ఫెక్ట్ ఫ్యామిలీఅండ్ కామెడీ ఎంటర్టైనర్ గా 'నారీ నారీ నడుమ మురారి' చిత్రం తెరక్కుతోంది. ఈ దర్శకుడు ఇంతకముందు శ్రీ విష్ణు హీరోగా సామజవరగమన అనే సినిమా రూపొందించాడు. ఇప్పుడు శర్వానంద్ చిత్రంలోనూ శ్రీవిష్ణు భాగం అవుతున్నారని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఓ కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పుకున్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.